సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 02 మే 2024 పేజీలు 8


# వయోవృద్ధులు దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసుకునే సౌకర్యం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఈనెల 2వ తేదీ నుండి జిల్లాలోని వయోవృద్ధులు దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసుకునే (హెూం ఓటింగ్) సౌకర్యం కల్పించేందు కోసం జిల్లా వ్యాప్తంగా 35 బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల



అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 సంవత్స రాలు పైబడి ఉన్న వయోవృద్ధులు, 40 శాతం పైబడి వికలత్వం ఉన్న దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నా మన్నారు. ఇందుకోసం జిల్లాలో 35 హెూమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. గన్నవరం, పెనమలూరు, అవనిగడ్డ నియోజక వర్గాలలో 6 బృందాలు చొప్పున, పామర్రు నియోజకవర్గంలో 5 బృందాలు, మచిలీపట్నం, పెడన, గుడివాడ నియోజక వర్గాలలో 4 బృందాలు చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో హెూమ్ ఓటింగ్ బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక వీడియో గ్రాఫర్, పోలీస్ ఎస్కార్ట్ ఉంటాయన్నారు. తరువాయి 2లో..

### కార్మికులకు మా ప్రభుత్వం

# అండగా ఉంటుంది

**సామినేని ఉదయభాను**

జగ్గయ్యపేట, మే1, మేజర్ న్యూస్:రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జగ్గయ్యపేటలో 14 అసంఘటితరంగ కార్మికుల యూనియన్ కార్యాలయాలకు స్థలాలు ఏర్పాటు చేసి భవన నిర్మాణాలకు తాను కృషి చేసినట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.మేడే సందర్భంగా పట్టణంలోని, ఆర్టీసీ డిపో వద్ద ఉన్న సామినేని విశ్వనాథం కార్మిక నగర్ లో వివిధ కార్మికుల కార్యాలయాల వద్ద మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ గతంలో వివిధ కార్మిక సంఘం వారు వారికి కార్యాలయాలు లేకపోవడంతో చెట్ల కింద, షాపులో మెట్ల మీద సభలు సమావేశాలు నిర్వహించుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్నా విషయం తన దృష్టికి రావడంతో వారికి ఆర్టీసీ డిపో వద్ద 14 కార్మిక సంఘాలకు స్థలాలు కేటాయించి భవన నిర్మాణానికి తరువాయి 2లో..

# టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టోతో వైసీపీ క్లీన్ బౌల్డ్

**-పింఛను రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, డయాలసిస్ పేషంట్లకు రూ.10వేలు పింఛను**

**-ప్రతి వర్గానికి మేలు చేసేలా కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో**

**-16వ డివిజన్ పర్యటనలో తూర్పు నియోజకవర్గ అభ్యర్థి గద్దె రామమోహన్**

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకులు కలిసి విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోతో వైఎస్సార్సీపీ రాష్ట్రంలో క్లీన్ బౌల్డ్ అవ్వడం ఖాయమని బీజేపీ, జనసేన బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ అన్నారు. అనంతరం బాలాజీ నగర్ కొత్త ఆంజనేయస్వామి గుడి ఏరియాలో బుధవారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల వారి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. పింఛను మొత్తాన్ని రూ.4 వేలు ప్రతి నెలా ఒకటో తేది ఇంటికి తీసుకువచ్చి ఇస్తామని చెప్పడంలోనే చంద్రబాబునాయుడికి ప్రజా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులను విస్మరించారని చెప్పారు. కాని చంద్రబాబునాయుడు వారి సంక్షేమాన్ని కూడా మార్చిపోకుండా దివ్యాంగులకు పింఛను నెలకు రూ.6 వేలు ఇస్తామని ప్రకటించారన్నారు. జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులకు ద్రోహం చేశాడన్నారు. గతంలో పనిచేసిన ముఖ్య మంత్రులందరూ సాధారణ పింఛనుదారుల కంటే వికలాంగులకు ఎక్కువ మొత్తంలో పించను సొమ్ము అందజేశారన్నారు. వంద శాతం పక్షవాతం ఉన్న వారు, డయాలసిస్ చేయించుకునే వారికి నెలకు రూ.10 వేలు పింఛను ఇస్తామని చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. సంపదను ఏవిధంగా సృష్టించి సంక్షేమ పథకాలను అందచేస్తామనేది చంద్రబాబు స్పష్టంగా వివరించారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిరిగా కల్తీ మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా నాణ్యమైన



మద్యాన్ని విక్రయించడం జరుగుతుందని చెప్పారు. యువకులకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమం చేయాలని చంద్రబాబునాయుడు చూస్తున్నాడన్నారు. ఎన్నికలు వన్ సైడ్ గా జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని అన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఈ మార్పులు తప్పవని తరువాయి 2లో..

# తెలుగుదేశం పార్టీని గెలిపించండి

**6వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె క్రాంతి కుమార్**

విజయవాడ తూర్పు,మేజర్‌న్యూస్: ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, విజయవాడ నగరంలో కొండ ప్రాంత వాసుల సమస్యలు తీర్చింది తెలుగుదేశం పార్టీయేనని యువ నాయకులు గద్దె క్రాంతి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం 6వ డివిజన్ మారుతీనగర్, చైతన్య టెక్నోస్కూల వద్ద నుంచి మేయర్ వీధి, కోకోకోలా స్ట్రీట్, బెల్లం శ్రీరాములు హైస్కూల్ రోడ్డు కొండ ప్రాంతాల్లో గద్దె క్రాంతి కుమార్, గద్దె హేమాన్స్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించి, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గద్దె రామమోహను, ఎం.పిగా కేశినేని చిన్నిలను గెలిపించాలని ఓటర్లు కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలను వివరించి వారి ఓట్లు అభ్యర్థించారు. కూటమి పార్టీల నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. కూటమి మ్యానిఫెస్టోతో వైకాపా వారికి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలని కంకణం కట్టుకుని, పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా మ్యానిఫెస్టో ప్రకటించడం జరిగిందన్నారు. తెదేపా ప్రభుత్వంలో చంద్రబాబు సహకారంతో తూర్పు నియోజకవర్గాన్ని గద్దె రామమోహన్ అభివృద్ధి చేశారని, మంచినీటి సమస్యను తీర్చేందుకు వాటర్ ట్యాంకులు కట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొండ ప్రాంత వాసులకు రహదారులు, మెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించటానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి మీ అందరూ అండగా ఉండాలని, అధికారంలో లేకపోయినప్పటికీ ఈ ఐదేళ్ళలో తన తండ్రి గద్దె రామమోహన్ సహాయ కార్యక్రమాల చేశారని, గద్దె రామమోహన్ కు అందరూ మద్దతుగా ఉండి డివిజన్లో మంచి మెజార్టీ సాధించాలన్నారు. దాని కోసం ఎమ్మెల్యే, ఎం.పి రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పడాల గంగాధర్, కనకశివ, పొనుగుమాటి పురుషోత్తం, షేక్.భాషా, షేక్.షకీలా, కె.అచ్చిత, మజ్జి రామినాయుడు, వల్లెపు దుర్గారావు, పి. వాసు, సీరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి

# రవీంద్ర,బాలశౌరి లను గెలిపించాలి

**మాజీ మంత్రి కె.ఎస్. జవహర్.**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మచిలీపట్నం నియోజవర్గం నందు జనసేన బిజెపి బలపరిచిన ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, ఎంపీగా వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని అర్జిస్తూ స్థానిక బలరామునిపేటలో మాజీ మంత్రి జవహర్



కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు దాడులు గురవుతున్నాయని, దళితులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వారిని ఆర్థికంగా దెబ్బతీశారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆక్రమణ గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు అండగా తెలుగుదేశం ఉంటుందంటూ అందుకే వారి సంక్షేమం కోసం తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)

## వయోవృద్ధులు దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసుకునే సౌకర్యం

ఇదివరకే 12 డి ఫారం అందజేసి హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 9,114 మంది 85 సంవత్సరాల పైబడి ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే 22,429 మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియ రెండు సార్లు జరుగుతుందని అందులో తొలిసారి ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు, రెండవ సారి 9వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరుగుతుందన్నారు.

## టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టోతో వైసీపీ క్లీన్ బౌల్డ్

అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు



వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారన్నారు. నియోజక వర్గం మొత్తంలో జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం చాలా చక్కగా ఉందన్నారు. 175 అసెంబ్లీ నియోజక వర్గాలు, 25 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించడం ఖాయమని చెప్పారు. పవన్ కల్యాణను ఎక్కడైతే అవమానించారో అక్కడకు వారిని గౌరవంగా తీసుకువెళ్ళాలని చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని చెప్పారు.జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ కులాలు, కూటమిల మధ్య చిచ్చుపెట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నించారని అన్నారు. కాని కూటమి సక్సెస్ అయ్యిందని చెప్పారు. కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఎక్కడకు వెళ్ళినా లక్షలాదిగా ప్రజలు వస్తున్నారని చెప్పారు. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రతి అంశం పేదలకు మేలు చేసేవిధంగా ఉన్నాయని చెప్పారు. పింఛనుదారులకు నెలకు రూ.4 వేలు ఇస్తామని, దివ్యాంగులకు రూ.6 వేలు, పక్షవాతం వంద శాతం ఉన్న వారికి రూ.10 వేలు ఫించను ఇస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో చెప్పారన్నారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, వెలగపూడి శంకర్ బాబు, పోతంశెట్టి నాగేశ్వరరావు, రత్నం రమేష్, చందు శివరామకృష్ణ. ముమ్మనేని ప్రసాద్, ఏనుగుదాటి కాటమరాజు, బుజ్జి, రత్నశేఖర్, ఝాన్సిరాణి, చందు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర,బాలశౌరి లను గెలిపించాలి

మేనిఫెస్టోలో ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. అదేవిధంగా రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టితే జగన్ ప్రభుత్వంలో నిలిపివేసిన సబ్ ప్లాన్ నిధులను, సంక్షేమ పథకాలను పునరుద్దిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని ఇప్పటికే మేనిఫెస్టో ద్వారా చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలంతా ఆర్థికంగా సామాజికపరంగా ముందుంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, ప్రధాన కార్యదర్శి పిప్పల కాంతారావు, 42వ డివిజన్ ఇంచార్జ్ బండారు నాని, చిట్టూరి యువరాజ్, దేవరపల్లి అనిత, బుర్కా బాలాజీ, వసంత కుమారి, చిన్నం శేఖర్, లింగం విజయ,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది

కృషి చేసినట్లు తెలిపారు. రేపు మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కార్మిక సంఘాల కార్యాలయాలు అన్నిటికీ సొంతగా యూనియన్ల పేరు మీద అధికారికంగా పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక నగర్ ఆర్చిని ఏర్పాటు చేసి చుట్టూ ప్రహరీగోడ, అలాగే రోడ్డును ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర నెడ్ క్రాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, మాజీ కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్న, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బద్దు నాయక్, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి ముజీబ్, బూడిద నరసింహారావు, చల్లా వైకుంఠరావు, పట్టణ సిపిఐ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, ఏఐటీయూసీ నిజకవర్గ కార్యదర్శి పోతిపాక వెంకటేశ్వర్లు, ఆర్టీసీ యూనియన్ నాయకులు గంటా భాస్కరరావు, తదితర యూనియన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# కూటమికే జనాదరణ

### -ఓర్వలేక పోతున్న వసూల్ బ్రదర్స్

### -విజయం తద్యమన్న తంగిరాల సౌమ్య

కంచికచర్ల మే 1 మేజర్ న్యూస్:ఎన్డీయే కూటమికి జనం నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే వసూల్ బ్రదర్స్, వైసీపీ నాయకులు కుట్రలకు తెర లేపుతున్నారని నందిగామ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఆరోపించారు బుధవారం మండలంలోని ఎస్ అమరవరం వేములపల్లి



పెండ్యాల గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం ఖాయమని, చంద్రబాబు తిరిగి సీఎం కావడం తథ్యమని సౌమ్య ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నేతలు ప్రజలను పక్కదోవ పట్టించి ఐదేళ్ల పాటు దోపిడీ



చేసి పాలన సాగించారని విమర్శించారు వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, అలాగే విజయవాడ ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని) కు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్టీయూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

విజయవాడ రూరల్,మేజర్ న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని సింగినగర్ గుజ్జల సరళ దేవి కళ్యాణ మండపంలో బుధవారం సెంట్రల్ నియోజకవర్గ టీఎన్టీయూసి అద్యక్షులు గరిమెళ్ళ చిన్న ఆధ్వర్యంలో "మేడే" వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిలుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,సెంట్రల్ నియోజకవర్గ బిజెపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వర రావు మరియు ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి పాల్గొన్నారు ముందుగా బోండా ఉమామహేశ్వరరావు కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియ జేస్తూ, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి,పోరాడి సాధించిన రోజే ఈ మే డే అని తెలిపారు.

తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతమిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో తెలుగుదేశం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఇందులో భాగంగా మంగళవారం విడుదల చేసిన 2024 ఎన్నికల కూటమి మేనిఫెస్టోలో కూడా,కార్మిక సంక్షేమానికి పెద్ద పీట తెలుగుదేశం నారా చంద్రబాబునాయుడు వేసారని,రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి, అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తాంమని,డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో,వాహన కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకు పొందే రుణాలపై 5% పైబడిన వడ్డీ సబ్సిడీని ఇస్తాం అని అన్నారు.

బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్కు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేస్తాంమని,గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి, ఆ చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేము చేయంమని అందుకే జీవో 21 రద్దు చేసి, ఫైన్ల భారం తగ్గిస్తాంమని,అలాగే వాహనాలపై వైసీపీ ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను తగ్గించడానికి కృషిచేస్తాం అనిపేర్కొన్నారు.

గత టీడీపీ ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి, అసంఘటిత కార్మికులందరికీ వర్తింప చేస్తాంమని,సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా సౌకర్యం కలిగిస్తాంమని,భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తాంమని, ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాంమని,తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఏర్పాటు చేస్తాం అని,తప్పకుండా రానున్న ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోండా ఉమా తెలియజేశారు. సెంట్రల్ నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని, కార్మికులకు తెలుగుదేశం పార్టీకి చేసిన మంచిని వివరించి పార్లమెంటు సభ్యులుగా కేశినేని చిన్ని ని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను అఖండమైన మెజారిటీతో గెలిపించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 23వ డివిజన్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి బాల మాట్లాడుతూ కార్మికులకు అనేక పథకాలు కల్పించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని, ఈరోజు కార్మికులకు ఏ ఆపదొచ్చిన ప్రభుత్వంలో ఉన్న లేకపోయినా బోండా ఉమామహేశ్వరరావు నేనున్నాను




అని,సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయని, అత్యధిక మెజార్టీతో బోండా ఉమా ని అసెంబ్లీ అభ్యర్థిగా, చిన్ని ని పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం టీఎన్టీయూసి నాయకులు, కార్యకర్తలు,కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# Format C-1

(for candidate to publish in Newspapers, TV)

**PUBLIC INFORMATION / PUBLIC NOTICE :: - Format C-1 :: Declaration about Criminal Cases**

**Name and Address of Candidate: Barre SreenivasaRao (Jai Bheem Srinivas)**

**Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party**

**Name Of Election : AP General Elections-2024.**

**Name of Constituency: 12-Vijayawada Parliament Constituency**

**I,Barre SreenivasaRao (Jai Bheem Srinivas) ,a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:**

| Sl.No | Pending Criminal cases | | | Details about cases on Conviction For criminal of Offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No and Status of Case | Section(s) of Act Concerned and Brief description of offence(s) | NameofCourt&Date(s)ofOrder(s) | DiscriptionofOffence(s)&Punishment imposed |
| 1 | III Addl. Junior Civil Judge, Vijayawada | CrNo.629/17,Satyanaryan Puram PS&Pending | Sec417,467,420IPC & Cheating, Dishonestly | Not Applicable | Not Applicable |
| 2 | Not Known | CrNo.926/20 Bhavanipuram P.S&UI | Sec182,506IPC&155(2) CrPC&False Information, Criminal Intimidation | Not Applicable | Not Applicable |
| 3 | Not Known | CrNo.574/22, Kanchikacherla,P.S &UI | Sec447,506,r/w34IPC&Criminal Trespass & Criminal Intimidation | Not Applicable | Not Applicable |

**Date: 02.05.2024 , Vijayawada.**

## క్రైస్తవ దేవాలయం స్వర్ణ జాబిలి మహోత్సవాలు

మైలవరం,,మే1 మేజర్ న్యూస్: మైలవరం విచారణ దేవాలయం 5%శీ% వసంతాల ప్రతిష్ట ఉత్సవ మహోత్సవాలు మే 3,4,5 తేదీలలో మైలవరం ఆర్సీఎం చర్చి నందు జరుగునని మీడియా కోఆర్డినేటర్ పి ప్రకాష్ తెలిపారు. ఈ విశ్వాస పండగలకు చుట్టుపక్కల ఉన్న విశ్వాసులందరూ పాల్గొన కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. స్వస్థత ఆరాధన ఉత్సవాలు రోజు సాయంత్రం 6 గం నుంచి 10 గంటల వరకు జరుగును. మే 5వ తేదీ జాబిలి మహోత్సవాలు ముఖ్యఅతిథిగా విజయవాడ మేతానులు శ్రీ శ్రీ మహా తెలగతోటి జోసఫ్ రాజారావు తదితర గురువులు సమిష్టి దివ్య బలి పూజా సమర్పించి జాబిలి ఆశీర్వాదాన్ని అందచేస్తారు. ఈ కార్యక్రమాలకు విచారణ కర్త గురు శ్రీ కే అనిల్ ఫ్రాన్సిస్ , ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు .



## ఎమ్మెల్యే కైలే విస్తృత పర్యటన

పామర్రు,మే1 మేజర్ న్యూస్:పామర్రు నియోజకవర్గంలో వైయస్సార్ సిపి అభ్యర్థిగాపోటీ చేస్తున్న స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ బుధవారం పామర్రు మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. మండలంలోని పెదమద్దాలి, జమీగొల్వేపల్లి, కొమరవోలు, గాంధీ ఆశ్రమం, అడ్డాడ, అయినంపూడి, కొండాయపాలెం తదితర గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అనిల్ కుమార్ కు మహిళల నుండి పెద్ద ఎత్తున ఘన స్వాగతం లభించింది. గతంలో తాను చేసిన అభివృద్ధి పనులే తనను తిరిగి గెలిపిస్తాయని కైలే ధీమా వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో మమేకమైన ఆయన గత ఐదు సంవత్సరాల కాలంలో తాను చేసిన అభివృద్ధిని, జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.



## కార్మికులకు కార్మిక చట్టాల పై న్యాయ విజ్ఞాన సదస్సు

జగ్గయ్యపేట మే1 మేజర్ న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మేడే సందర్భంగా జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కే. శ్రావణి పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు సీనియర్ మున్సిపల్ కార్మికులును సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు




అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగ మల్లేశ్వరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎలమంచి రాజేంద్రప్రసాద్, కోశాధికారి మెట్టెల ఆంజనేయులు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రెటరీ జగజీవన్ రావు, లేడీస్ సెక్రెటరీ శ్రీనివాసవి, జాయింట సెక్రెటరీ బూడిద నరసింహారావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గుంటక లక్ష్మీనారాయణ, న్యాయవాదులు ఎం గోపీనాథ్, జల్లా తిరుపతి రావు, పారా రామారావు, దాసరి నాగేశ్వరరావు, వి హనుమంతరావు, రత్నబాబు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని అభివృద్ధిని కొనసాగిద్దాం

**-ఫ్యాన్ గుర్తుకి ఓటెయ్యండి ఎమ్మెల్యే మొండితోక**
**-బత్తిన పాడు కునికినపాడు గ్రామాల్లో విస్తృత ప్రచారం**
**-బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు**

కంచికచర్ల మే1 మేజర్న్యూస్:అభివృద్ధిని సంక్షేమ పథకాలను ఇదేవిధంగా కొనసాగించడం జరుగుతుందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు మండలంలోని బత్తినపాడు కునికినపాడు గ్రామాల్లో మొండితోక బుధవారం విస్తృతఎన్నికల ప్రచారం నిర్వహించారు జగనన్న పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న చంద్రబాబు ఇప్పుడు సాధ్యంకానీ పథకాలను ఎందుకు ప్రకటిస్తున్నారని ప్రశ్నించారు వాలంటీర్లు అవ్వ తాతలకు పెన్షన్లు అందజేస్తూ సేవలందిస్తుంటే వాలంటీర్ల సేవలు ఆపాలని ఎన్నికల కమిషన్ (ఈసీ) కి ఫిర్యాదు చేయించిన చంద్రబాబు మళ్లీ వాలంటీర్ల జీతాలు పెంచుతానంటూ ప్రకటించడం బాబు యూటర్న్ రాజకీయాలకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కాపీ కొట్టి పేర్లు మార్చుకొని మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబు బూటకపు హామీలకు కేరాఫ్ గా నిలిచారని ఆరోపించారు చెప్పాడంటే చేస్తాడంతే అనే విశ్వాసాన్ని ప్రజల్లో సాధించుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 99 శాతం హామీలను అమలు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఆయనకే ప్రజల మద్దతు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశాం

## జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రశాంతంగా స్వేచ్ఛగా న్యాయసమ్మతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వారి చాంబర్లో కేంద్ర ఎన్నికల పరిశీలకులు శాంతిభద్రతలపై అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారి జిల్లాలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మచిలీపట్నం, 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు పోలీసు నోడల్ అధికారులను నియమించామన్నారు. ఎన్నికల సందర్భంగా వారి పర్యవేక్షణలో శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామన్నారు. జిల్లాలో 977 పోలింగ్ ప్రదేశాలను ఉన్నాయని, వాటిలో 145 క్లిష్టమైనవి కాగా మిగిలిన 832 సాధారణమైనవని వివరించారు. జిల్లాలో దుర్భరమైన పరిస్థితి (వల్నరిబిలిటీ)లేదన్నారు. జిల్లాలో 161 మందిని సెక్టార్ పోలీస్ అధికారులుగా నియమించామన్నారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు ( ఎఫ్ ఎస్ టి), స్టాటిక్ సర్వలెన్స్ టీములు( ఎస్ ఎస్ టి) పనిచేస్తున్నాయన్నారు. అలాగే 33 స్ట్రైకింగ్ ఫోర్సులు, 7 ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు, 15 చెక్పోస్టులు కూడా పనిచేస్తున్నాయన్నారు. పోస్టల్ బ్యాలెట్లు



వేసేందుకు ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలు, స్వీకరణ కేంద్రాల వద్ద కూడా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన కృష్ణ విశ్వవిద్యాలయంలో కూడా స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన తరువాత ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ల ద్వారా రు. 1,36,89,978 లు, స్టాటిక్ సర్వ లైన్స్ టీముల ద్వారా రు. 1,19,49,325లు, ఇతర పోలీసు యంత్రాంగం ద్వారా రు. 1,33,65,067 రూపాయల విలువచేసే నగదు, మద్యం, ఇతర వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మచిలీపట్నం లోకసభ నియోజకవర్గం, పెడన మచిలీపట్నం అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు జాన్ కింగ్స్ లే, గన్నవరం గుడివాడ పామర్రు పెనమలూరు శాసనసభ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరహరి సింగ్ బంగర్, మచిలీపట్నం లోకసభ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులు ప్రసాద్ ప్రలాద్ అక్కనోరు, గన్నవరం రిటర్నింగ్ అధికారి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ జి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, మచిలీపట్నం, పామర్రు, పెడన, గుడివాడ, పెనమలూరు రిటర్నింగ్ అధికారులు బాలసుబ్రమణ్యం, ఎం వాణి శ్రీదేవి, పి. వెంకటరమణ, పి పద్మావతి, డి రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీలోకి
## మంగినపూడి సర్పంచ్ కూనపురెడ్డి ప్రమీల

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీలోకి మంగినపూడి సర్పంచ్ కూనపురెడ్డి ప్రమీల చేరారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ, కొనకళ్ళ బుల్లయ్య టిడిపి కండువ కప్పి ఆహ్వానించారు. కునపురెడ్డి ప్రమీలరాణి మంగినపుడి సర్పంచ్ తొ పాటు కునపురెడ్డి వీరాస్వామి (ఎక్స్



సర్పంచ్), కూనపురెడ్డి బేబీసరోజిని, శ్రీపతి గురునాగేంద్రరావు, గోవిందు వెంకటేశ్వరరావు, వన్నెంరెడ్డి పవన్ కుమార్, వన్నెంరెడ్డి శ్రీకాంత్, వన్నెంరెడ్డి సుబ్బారావు, వన్నెంరెడ్డి జ్యోతి, వన్నెంరెడ్డి నాగలక్ష్మి,వన్నెంరెడ్డి సురేష్, రజని, ఉంగరాల కుటుంబం తో పాటు సుమారు 50 కుటుంబాలు కూటమిలో చేరారు.

# కార్మిక కర్షక పక్షపాతి జగన్ : షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ : కార్మిక పక్షపాతిగా నిలిచి అట్టడుగు వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు.కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ప్రధాన కార్యాలయంలో ట్రేడ్



యూనియన్ నగర అధ్యక్షులు విశ్వనాథ రవి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన షేక్ ఆసిఫ్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి గౌతం రెడ్డి, ట్రేడ్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్, గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు లేనిదే దేశ అభ్యున్నతి సాధ్యం కాదన్నారు. కార్మికులు అభివృద్ధి సాధిస్తే ఆ దేశం అభ్యున్నతి సాధిస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్మికుల పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అట్టడుగు వర్గాలు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని అనేక రూపాలలో అండగా నిలుస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిని సాధించే దిశగా తీసుకెళ్లటానికి అవకాశం ఉంటుందన్నారు. కార్మికులందరూ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక దినోత్సవాన్ని




పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, జిల్లావక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్, జాతీయ యాదవ సంఘం అధ్యక్షులు లోక వెంగళరావు యాదవ్, కార్పొరేటర్లు కోటిరెడ్డి, చలపతిరావు, చైతన్య రెడ్డి, గుడివాడ నరేంద్ర, వైయస్సార్ టి యు సి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మహరాజ్, వైయస్సార్ టి యు సి రీజినల్ కోఆర్డినేటర్ నంబూరు ప్రదీప్,నగర కార్యదర్శులు వినోద్, రుద్ర శంకర్, మధు, నాయకులు కరీముల్లా, ఖాన్, ప్రకాష్, సూర్య రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

నందిగామ, మే 1, మేజర్ న్యూస్:మే డే సందర్భంగా పట్టణంలో వివిధ చోట్ల జెండా ఎగరవేశారు- ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ.నందిగామ సిఐటియు మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ముందుగా నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్ సీనియర్ అధ్యక్షుడు సకిలేటి నరేష్ జండా ఆవిష్కరించారు. గ్యాస్ కార్మికులు ఆటో కార్మికులు,డివిఆర్ కాలనీ 18 వ వార్డులో భవన నిర్మాణ కార్మికులు,రైతు పేట లోకల్ ఆటో వర్కర్స్ యూనియన్ ,రాఘవపురం మదర్ తెరిసా ఆటో వర్కర్స్ యూనియన్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్మికులు,పాత బస్టాండ్ అనాసాగరం ముఠా వర్కర్స్ రైతు పేట



రిక్షా కార్మికులు తదితర ప్రాంతాల్లో మేడే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సయ్యద్ ఖాసిం , రవి శేఖర్ ,కర్రి వెంకటేశ్వరరావు ఎం శ్రీనివాస్ జక్కులు రవి హసేను కార్మికులు తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నుండి దాసు ,పొట్ట మాణిక్యం పిచ్చయ్య ప్రసాదు , ఆటో వర్కర్స్ యూనియన్ రవీంద్ర సునీలు, రైతుపేట ఆటో నాయకులు పెసరమిల్లి రవి, బాలస్వామి గ్యాస్ కార్మికులు బెల్లంకొండ నాగేశ్వరావు ముసలి, లస్కర్ సీనియర్ నాయకులు నాగూల్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొల్లి సరళ, ఐలపోగు వెంకట్రావమ్మ ,మీరా సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ లోకి భారీ చేరికలు

విజయవాడ తూర్పు మేజర్‌న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తూర్పు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై టీడీపీ,జనసేన నాయకులు ఆయా పార్టీలను వదలి వైసీపీ లో చేరుతున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలతో ఆ పార్టీలు ఖాళీ అవ్వడం ఖాయమని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు . 16వ డివిజన్ విజయవాడ అర్బన్ కాపునాడు ప్రధాన కార్యదర్శి,జనసేన నాయకులు పోతురాజు శ్రీనివాసరావు నాయకత్వం లో 100 కుటుంబాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినాయకత్వంకు మద్దతు తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం కృషి చేయడానికి ముందుకు రాగా వారందరికి అవినాష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమలతో ప్రజల్లో తిరుగులేని ఆదరణ లభిస్తోంది అని, ప్రతిపక్ష పార్టీల సభలకు, ర్యాలీ లకు జనాలు రాక పక్క నియోజకవర్గల నుండి డబ్బులిచ్చి మరి తరలించే పరిస్థితి ఏర్పడింది అని ఎద్దేవా చేశారు. ఇటీవల క్రిష్ణలంక, పటమట ప్రాంతాల నుండి కూడా ప్రతిపక్ష పార్టీలలో గౌర్వపదమైన పదవులలో ఉన్న నాయకులు కూడా వైసీపీ పార్టీలో చేరడం తో మా బలం మరింత పెరిగిందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, కొత్తపాత నాయకుల సమన్వయం తో ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని అవినాష్ ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి బహదూర్, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా తంగిరాల ప్రభాకర్ రావు జయంతి వేడుకలు

నందిగామ, మే 1, మేజర్ న్యూస్: దివంగత శాసనసభ్యులు తంగిరాల ప్రభాకరరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కాకానీ నగర్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం నందిగామ పట్టణంలోని తంగిరాల ప్రభాకర రావు స్మారక ఘట్ వద్ద ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆయన కుమార్తె తంగిరాల సౌమ్య అంజలి ఘటించి ప్రభాకర రావు సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు ,ప్రభాకర రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# నీటి కుళాయిలకు మీటర్లు పెట్టిన ఘనత వైఎస్సార్సీపీదే

**-టీడీపీ అధికారంలోకి రాగానే ఉచితంగా నీటి కుళాయి కనెక్షన్**
**-కొండ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించింది గద్దె రామమోహనే**
**-2వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రాజేష్, గద్దె క్రాంతి**

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి నీటి కుళాయి కనెక్షన్ ను ఉచితంగా అందచేస్తామని జనసేన, బీజేపీ పార్టీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ కుమారులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి అన్నారు.తూర్పు నియోజకవర్గ



పరిధిలోని 2వ డివిజన్ ఎస్ఆర్ఆర్ కళాశాల ఎదురుగా ఉన్న జమీందారు వీధిలో బుధవారం గద్దె రామమోహన్ కుమారులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్దిని గురించి విపులంగా



కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ సందర్భంగా గద్దె రాజేష్, గద్దె క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న సమయంలో పేదలందరికి ఉచితంగా నీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే కాకుండా రక్షిత నీటిని అందిచామని చెప్పారు. కొండ ప్రాంతాల్లోని పై భాగాలకు నీటిని అందించామని చెప్పారు. గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా ఉండి తన సొంత నిధులతో కొండలపై వాటర్ ట్యాంకర్ల నిర్మాణం చేసి ప్రజల దాహర్తిని తీర్చారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఉచితంగా ప్రతి ఇంటికి నీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ చంద్రబాబు నాయుడికి మద్దతుగా ఉండాలని చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి ఉచితంగా నీటి కుళాయి కనెక్షన్ ఇచ్చి నీటిని అందించాడని, జగన్మోహన్ రెడ్డి పాలనలో కుళాయి కనెక్షన్ ను ఉచితంగా ఇవ్వకపోగా నీటి కుళాయికి మీటర్లు పెట్టి నీటికి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. కృష్ణనది చెంతనే ఉన్న నగర వాసులు కూడా మంచినీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితికి తెచ్చారన్నారు. గుణదల ప్రాంతంలో గత 25 రోజులుగా నీరు రాక పోవడంతో నివాసితులు చాలా అవస్థలు పడ్డారన్నారు. నీటి సరఫరా చేయకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలన్న ఆలోచన కూడా పాలకులు చేయలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొండ ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణప్రసాద్, గూటాల జేమ్స్, ఎలిశల సురేష్ బాబు, దేవరపల్లి శ్రీహరి, నాగుల్ మీరా, దుర్గా ప్రసాద్, నాళం నరేంద్ర, పి.రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి బై బై అంటున్న తమ్ముళ్లు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : కానూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి పేర్నినాని సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీ



మారిన నాయకులు జొన్నల లవ్వయ్య, ఈవన మాధవరావు మరియు వారి అన్నదమ్ముల కుటుంబాలు మరియు సేరు శ్రీను, అయ్యప్ప, నాగరాజు, బొడ్డు హంసయ్య బొడ్డ వాకలయ్య, ఒడుగువెంకటేశ్వరరావు, సైకం నాగయ్య, సేరు శివ, బొమ్మిడి నాగరాజు కుటుంబాలు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నందం వసంత తృతీయ వర్ధంతి

మచిలీపట్నం, మేజర్న్యూస్ : పెడన బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇంగ్లీషు ఉపాధ్యాయినిగా పనిచేసిన నందం వసంత తృతీయ వర్ధంతిని కుటుంబ సభ్యులు పెడనలో ఘనంగా నిర్వహించారు. వసంత ప్రముఖ కథా రచయిత, పాత్రికేయుడు నందం రామారావు ప్రథమ కుమార్తె. నందం వసంత తమ్ముడు శ్రీనివాస్ విజయవాడ దూరదర్శన్ లో గ్రేడ్ వన్





కెమెరామెన్ గా పనిచేస్తున్నారు. 2021 లో కోవిడ్ బారిన పడిన వసంత మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా ఆమె ఆరోగ్యం కుదుటపడింది. ఇంటికి రెండు రోజుల్లో తీసుకు వెళ్ళవచ్చు అని డాక్టర్లు చెప్పారు. అయితే వసంత ఆరోగ్యం మే ఒకటో తారీఖున క్షీణించడంతో రాత్రి 10:20 గంటలకు తుది శ్వాస విడిచింది. కాగా బుధవారం వసంత తృతీయ వర్ధంతి సందర్భంగా పెడనలోని చౌడేశ్వరి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. మచిలీపట్నంలో నందం ఇంటి వద్ద కుటుంబ సభ్యులు వర్ధంతిని జరిపారు. ఈ కార్యక్రమంలో వసంత చెల్లెలు కుమ్మరిగుంట పద్మావతి, మరిది మధు, తమ్ముళ్లు నందం శ్రీనివాస్ కుమార్, నందం ఉమామహేశ్వరరావు, మరదలు సునీత, కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపిలోకి కొనసాగుతున్న వైసీపీ నాయకుల వలసల పక్రియ

విజయవాడ రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధి రాయనపాడు గ్రామంలో పలు కులాలకు చెందిన 40 మంది నాయకులు వైసిపిని వీడి, తెలుగుదేశం



పార్టీలో చేరారు. బుధవారం రాయనపాడు గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయనపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పెయ్యల కృష్ణమోహన్, పగడాల శ్యామ్, వివరం సాంబశివరావు, రాంబాబు, బాలాజీ, కోలుసు సాంబశివరావు తో పాటు మరో 40 మంది తెలుగుదేశం పార్టీలో చేరగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ వారికి పార్టీ కండవా కప్పి, సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో రాయనపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన, బిజేపి నాయకులు, తెలుగుదేశం కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో దోస్తీ చంద్రబాబుకు తగదు: ఎంపీ కేశినేని నాని

**-వైసీపీలోకి ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, ఆయన భార్య టిడిపి కౌన్సిలర్ షేక్ సిరాజున్**
**-నాని , ఉదయభాను సమక్షంలో పలువురు ముస్లిం నాయకులు వైసీపీలో చేరిక**

జగ్గయ్యపేట, మే1, మేజర్ న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నివాసంలో టిడిపి సీనియర్ నాయకులు, ముస్లిం మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సత్తార్ , ఆయన భార్య 28వ వార్డు టిడిపి కౌన్సిలర్ షేక్ సిరాజున్, మత గురువు అలి అజ్గర్, నూరుద్దీన్ తదితరులు ఎంపీ కేశినేని నాని, ఉదయభాను సమక్షంలో వైయస్సార్



కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీ కేసినేని మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు ఎవరూ నమ్మవద్దని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను చంద్రబాబు నాయుడు మోదీతో జతకట్టి రిజర్వేషన్లను తీసేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కావున ముస్లిం మైనార్టీలందరూ అప్రమత్తంతో బిజెపి టిడిపిని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముస్లింల ద్రోహి చంద్రబాబు



నాయుడు అని బిజెపితో జతకట్టి ఆ వర్గానికి తీవ్ర మోసం చేయాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. అందులో భాగంగానే షేక్ సత్తార్ లాంటి ఎంతోమంది టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. సత్తార్ కు తమ పార్టీలో తగిన ప్రాధాన్యతను ఇస్తామని చెప్పారు.అనంతరం షేక్ సత్తార్ మాట్లాడుతూ ముస్లింలకు వైఎస్ఆర్సిపి లోనే తగిన గౌరవం లభిస్తుందని గుర్తించి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. బీజేపీతో టిడిపి జత కట్టడం తమకు ఏమాత్రం ఇష్టం లేదని వెల్లడించారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఎంపీ కేశినేని నాని, ఉదయభాను విజయానికి కృషి చేసి జగ్గయ్యపేట నియోజకవర్గంలో మరొకసారి వైసిపి జెండాను ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోటచర్ల గ్రామంలో శ్రీరాం తాతయ్య ఎన్నికల ప్రచారం



జగ్గయ్యపేట మే1 మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామంలో శ్రీరాం తాతయ్య టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు మే 13న జరిగే ఎన్నికల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ పాలన లో అభివృద్ధి శూన్యం

## -- చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

## -కేశినేని వెంకట్

## -43వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ ,మేజర్ న్యూస్ : జగన్ కి ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు ఐదేళ్లుగా ప్రజలు బాధపడుతు న్నారు. గద్దె దించే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. జగన్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదనే విషయం రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. అందుకే మే 13న జగన్ ప్రభుత్వానికి ఓటు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా వున్నారని కేశినేని వెంకట్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్ధి కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ధి



సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం 43వ డివిజన్ ఊర్మిళా నగర్ లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం ఊర్మిలా నగర్ లో పోలెరమ్మ గుడి సెంటర్, ఊర్మిళా నగర్ ఆటోస్టాండ్ , పార్క్ రోడ్డు, ఏకలవ్య నగర్, ప్రియదర్శిని కాలనీ, పాత పోలీస్ లైన్ లో సాగింది. కేశినేని వెంకట్ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు తెలియజెప్పాడు చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మహిళలకు అందించబోయే సంక్షేమ పథకాలు వివరించాడు. ఎమ్మెల్యే అభ్యర్ధి సుజనా చౌదరికి కమలం గుర్తుపై, ఎంపి అభ్యర్ధి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 43 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు బొల్లేపల్లి కోటేశ్వరరావు,టిడిపి అధ్యక్షులు కోనికి కొండయ్య,బిజెపి అధ్యక్షులు విశ్వేశ్వరరావు, మహిళా సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్డీయే గెలుపు ఖాయం - వలసలే నిదర్శనం

## -టిడిపిలో చేరిన పొలిశెట్టి పాడు వైసిపి నాయకులు

## -పార్టీలోకి ఆహ్వానించిన కేశినేని శివనాథ్

తిరువూరు, మేజర్ న్యూస్ : జగన్ రాష్ట్రాభివృద్ధి కాకుండా, తన స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా మూడు రాజధానులంటూ ఐదేళ్లు



కాలయాపన చేశాడనే విషయం ప్రజలు గ్రహించారు. అందుకే వైసిపి నాయకులు కూడా ఆ పార్టీ విడి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్ధి కేశినేని శివనాథ్ అన్నారు. తిరువూరు పట్టణంలో బుధవారం కేశినేని శివనాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎ.కొండూరు మండలం పొలిశెట్టిపాడు గ్రామానికి చెందిన వైసిపి గ్రామపార్టీ అధ్యక్షుడు కంభంపాటి ఏలిషా, , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా విశ్వనాథం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వారి మద్దతు దారులతో తిరువూరు పట్టణంలో కేశినేని శివనాథ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కొలికపూడి శ్రీనివాసరావు, కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో కంభంపాటి గోపాలస్వామి, కట్టా కనకదుర్గలతో పాటు వీరి మద్దతు దారులు భారీ సంఖ్యలో వీరితో పాటుగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓగన్ ఓటమి తధ్యమన్నారు. ఎన్డీయే కూటమి భారీ మెజార్టీ గెలవబోతుందన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, అలవాల రమేష్ రెడ్డి, రేగళ్ల వీరారెడ్డి, వెదురువెంకట నర్సిరెడ్డి లతోపాటు భారీ సంఖ్యలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12 రోజుల్లో రాక్షస పాలన అంతం

## జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : గత 5 ఏళ్ళ నుంచి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఎంతో మంది ప్రాణాలు కొల్పోయారని, 12 రోజుల్లో రాక్షస పాలన అంతం




కాబోతుందని జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ అభిప్రాయపడ్డారు. బుధవారం 21వ డివిజన్ కృష్ణలంక పాత పోలీసు స్టేషన్ రోడ్డు, రణదీవె నగర్ కట్ట ఏరియాలో కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని చిన్నిల విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి తెదేపా మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ ప్రాంత ప్రజల కోసం గద్దె రామమోహన్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కృష్ణలంకలో అధికంగా ఉండేది పేద ప్రజలు, రోజు వారి కూలీలని వారి పిల్లలు ఉన్నతంగా చదువుకుంటేనే వారి కుటుంబాలు ఉన్నతంగా మారతాయని భావించి కృష్ణలంక ప్రాంతానికి జూనియర్ కాలేజీ మంజూరు చేయించి భవనాలు నిర్మాణం చేయించారన్నారు. ఈ ప్రాంతం వారు ప్రభుత్వ కాలేజీలో చదువుకోవాలంటే హైవే దాటి వెళ్లాల్సి వచ్చి ఎందరో యాక్సిడెంట్లుకు గురయ్యారని దాంతో వారి తల్లిదండ్రులు 10వ తరగతితోనే పిల్లల చదువులు ఆపివేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కృష్ణలంకకు జూనియర్ కాలేజీ రావడం, దాతలు ముందుకు వచ్చి డ్రస్, పుస్తకాలు అందజేయడంతో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. పొట్టి శ్రీరాములు జూనియర్ కాలేజీలో ఇండోర్ స్టేడియం గద్దె రామమోహన్ కటించారని, ప్రారంభోత్సవం చేయాల్సిన సమయానికి వైకాపా ప్రభుత్వం రావడంతో దానిపై గద్దె రామమోహన్ ఉందనే ఉద్దేశ్యంతో ప్రారంభించకుండా నిరుపయోగంగా చేశారన్నారు. దాంతో గంజాయి సేవించే వారికి, అసాంఘి శక్తులకు అడ్డాగా ఆ స్టేడియం మారిందన్నారు. ఫీడర్ రోడ్డు నిర్మాణం చేసి కృష్ణలంక వాసులకు



ట్రాఫిక్ కష్టాలు తీర్చింది గద్దె రామమోహన్ అన్నారు. ఈ ప్రాంతంలో అధికంగా డ్వాక్రా సంఘాల వారు ఉంటారని డ్వాక్రా అంటే గుర్తుకు వచ్చేది చంద్రబాబు అని, ఆయన పెట్టిన మొక్క ఒక మహావృక్షంగా మారిందనడానికి ఈ డివిజన్లో ఉన్న డ్వాక్రా గ్రూపులే నిదర్శనమన్నారు. కుంటుబడిన అభివృద్ధిని కొనసాగించుకునేందుకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎం.పి కేశినేని చిన్నిలను గెలిపించాలని గద్దె అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో వేమలపల్లి రంగారావు, గౌరిపర్తి నామేశ్వరరావు, వడ్లమూడి రమేష్ నాయుడు, కోలపల్లి గణేష్, వల్లూరు మధుసూధనరావు, పోతిరెడ్డి రమణ, వీరబాబు, రాజమహంతి రమాదేవి, శ్రీదేవి, పాల్గొన్నారు.

# ప్రజలు చైతన్యవంతులు - వాస్తవాన్ని మాత్రమే నమ్ముతారు

## షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ తో ఎన్నికల ప్రచారంలో కేశినేని శ్వేత పాల్గొన్నారు. బ్యాంకుల నుండి దోచుకున్న ఆంధ్ర మాల్యా సుజనా చౌదరి అని, మోదీ,సుజనా చౌదరి, బిజెపిలు ముస్లింలకు చేసిందేమీ లేదని ఆరోపణలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులు, వాస్తవాన్ని మాత్రమే నమ్ముతారు అని అన్నారు. షేక్ ఆసిఫ్ నిరంతరం ప్రజాసేవలో నీతి నిజాయితీగా పనిచేసిన వ్యక్తి,కూటమి అభ్యర్థులంటే గుర్తొచ్చేది ఈడీ కేసులు, బ్యాంకు మోసాలు, స్కామర్లు, వైయస్సార్సీపీ ఎంపీగా కేశినేని నాని, ఎమ్మెల్యేగా షేక్ ఆసిఫ్ భారీ మెజారిటీతో గెలుస్తారని శ్వేత తెలిపారు. అడుగడుగునా డివిజన్ ప్రజలు షేక్ ఆసిఫ్ కి, కేశినేని శ్వేతకి అపూర్వ స్వాగతం పలికారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధి ని వివరిస్తూ, నవరత్నాలు ప్లస్ మేనిా ఫస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. వైయస్సార్సీపీ కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మా కుటుంబాలలో ఆనందం నింపిన జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంగా, ఎంపీగా కేశినేని నానిని,ఎమ్మెల్యేగా షేక్ ఆసిఫ్ లను గెలిపించ ుకుంటామని చెప్పారు.

రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో ద్వారా పేద మధ్యతరగతి పక్షపాతి జగన్ అని ప్రజలకు తెలుస్తుందని ఆసిఫ్ అన్నారు. సుజనా చౌదరి అంటే పశ్చిమలో చాలామందికి తెలియదు! ఆయనెవరు అని అంటున్నారు.

బ్యాంకు నుండి దోచుకున్న ఆంధ్ర మాల్యా కూటమి అభ్యర్థి సుజనా చౌదరి బ్యాంకుల్ని మోసం చేసిన వ్యక్తికి ప్రజలను మోసం చేయడం ఒక లెక్క? మోదీ,సుజనా చౌదరి, బిజెపి పార్టీ ముస్లిం మైనారిటీలకు చేసిందేమీ లేదనీ,ముస్లింల మనోభావాలను దెబ్బ తీసే చట్టాలు చేస్తున్న బిజెపి నాయకులు ఏ విధంగా పశ్చిమ నియోజకవర్గంలో తిరుగుతారు? టిడిపి-జనసేన మేనిఫెస్టోలో బిజెపికి సంబంధం లేదా అని ప్రశ్నిస్తున్న? షేక్ అసిఫ్. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మాట్లాడుతూప్రతి గడప గడప కు వెళ్తుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు అవగాహన ఎక్కువ, చైతన్యం ఎక్కువ బయట ప్రాంతాల నుంచి వచ్చి



తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారు. అవి అన్ని నమ్మే పరిస్థితిలో విజయవాడ ప్రజలు సిద్ధంగా లేరు ఎన్నో సంవత్సరాల నుంచి అసిఫ్ ను ఇక్కడ ప్రజలు చుస్తునారు. నిరంతరం ప్రజాసేవలో ఉండే వ్యక్తి అసిఫ్ నీతిగా నిజాయితీగా పనిచేసే వ్యక్తి ఆసిఫ్. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పోటీచేస్తున్న కూటమి అభ్యర్థి గెలిస్తే విజయవాడ ఫర్ సేల్ బోర్డులు పెడతారు. ఎలాగైతే హైదరాబాద్ నుంచి ఢిల్లీ నుంచి ఫ్లైట్ లో వచ్చి ఓట్లు అడుగుతున్నారో ఎలక్షన్స్ అయ్యాక అదే ఫ్లైట్ లో తిప్పి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, షేక్ ఆసిఫ్ ని ఇక్కడ ప్రజలు ఖచ్చితంగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటారనీ శ్వేత అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు,డివిజన్ ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో వైయస్సార్సీపీ కోసం కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి,జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో
# ప్రజల కలలు సాకారం చేస్తుంది

**కేశినేని శ్రీదేవి**

విజయవాడ , మేజర్ న్యూస్ : గత ఐదేళ్లలో ప్రజలు అభివృద్ధికి దూరంగా వున్నారు. జగన్ దోచుకోవటం దాచుకోవటమే పనిగా పెట్టుకొని ప్రజలను పీక్కుతింటున్నాడు. నవరత్నాలంటూ నమోసాలు చేశాడు. టిడిపి, జనసేన విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రజల కలలు సాకారం చేస్తుందని





కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనాచౌదరి విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి బుధవారం 38వ డివిజన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం వాటర్ హెడ్ వర్క్స్ , అండమాన్ బ్రహ్మయ్య వీధి, కృష్ణాకరకట్ట, కుమ్మరి పాలెం సెంటర్, లోటస్ అపార్టమెంట్స్, పున్నమి హోటల్ ప్రాంతాల్లో సాగింది. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో పాటు టిడిపి జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాల గురించి వివరించారు. సుజనాచౌదరికి కమలం గుర్తుపై, శివనాథ్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎన్డీయే కూటమి అభ్యర్థుల్ని భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా,జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి , డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, డివిజన్ సెక్రటరీ ఈశ్వర్ ,బూత్ కన్వీనర్లు చీదల్లా సతీష్ , ఎ.చంటి ,మహేశ్వరరావు ,వెంపటి ,జయకిరణ్ లతో పాటు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో లో 100 మంది చేరిక

విజయవాడ సెంట్రల్ , మేజర్ న్యూస్ :సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 62వ డివిజన్ పాయకపురం నందు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు సమక్షంలో 100 మంది చింతల అనిల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గ బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు గారు పాల్గొని పార్టీ లోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది...

ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూటీ-గత తెలుగుదేశం ప్రభుత్వం లో చదువుకున్న వారికి,కూలి పనులు చేసుకునేవారికి ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని అక్రమ నిర్బందానికి వ్యతిరేకంగా ఈరోజు ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఇందులో భాగంగా ఈరోజు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారని, ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున సెంట్రల్ నియోజకవర్గంలో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీలో ఉంటాయని తెలిపారు.



# వైసీపీ ప్రభుత్వ విధానాలే ప్రజలకు గుదిబండగా మారాయి

విజయవాడ సెంట్రల్ మేజర్న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 62వ డివిజన్, పాయికాపురం వినాయకుడి గుడి వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఉమన్న రావాలి సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాటీ-తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్దార్ధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వ విధానాలే ప్రజలకు గుదిబండగా మారాయని సాఫీగా జరిగిపోయే ఇసుకను ఆపి కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులు ఈరోజు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఈ జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్లు ప్రకటిస్తామని చెప్పి నిరుద్యోగులను విద్యార్థులను నిట్ట నిలువునా మోసగించారని అన్నా క్యాంటీన్ ను ఎత్తివేసి బీద బడుగు బలహీన చిరు వ్యాపారులకు మధ్యాహ్నం భోజనం లేకుండా చేశారని సమాజంలో అన్ని వ్యవస్థల మీద అందరి వ్యక్తుల మీద అన్ని వర్గాల మీద దెబ్బ కొట్టినది ఈ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం మని దుయ్యబట్టారు. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలడమే నిజమైనటువంటి చంద్రబాబు నాయుడు కి నిజమైన కార్యకర్తలుగా సెంట్రల్ నియోజకవర్గం నుంచి బొండా ఉమామహేశ్వరావు కి మెజారిటీ తీసుకొని రావడమే మా ధ్యేయమని అని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. రానున్న ఈ ఎన్నికల్లో బొండా ఉమామహేశ్వరరావు ని,కేశినేని శివనాథ్ (చిన్ని)ని మీ అమూల్యమైన ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి వారిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని



ప్రజలను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పైడి శ్రీను, తొట్టెంపూడి ఉదయ్ శంకర్, బొల్లెద్దుల రవిచంద్ర, కోలా దుర్గారావు, కృపారావు, వరలక్ష్మి, మస్తాన్, మంగారాజు జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మికుల కళ్లలో ఆనందం రావాలంటే చంద్రబాబు రావాలి

**-ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా మేడే వేడుకలు**
**-టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ఏర్పాటు**
**-ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కేశినేని శివనాథ్, పట్టాభిరామ్**

విజయవాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో అనుబంధ సంస్థలు పెరగాలి. అనుబంధ సంస్థలు పార్టీకి బలంగా వుండాలి. 2019 తర్వాత చంద్రబాబు నాయుడు, లోకేష్ టిడిపి అనుబంధ సంస్థలు పెంచి వాటిని బలోపేతం చేశారు. విజయవాడలో కార్మికులు ఎక్కువ నివసించే ప్రాంతం కాబట్టి వచ్చే ఏడాది మేడే కి నగరంలోని కార్మిక సంఘ నాయకులు, కార్మికులు టి.ఎన్.టి.యు.సి లో చేరాలి.. టి.ఎన్.టి.యు.సి మరింతగా బలోపేతం కావాలని విజయవాడ నగర తెలుగుదేశం పార్టీ టి.ఎన్.టి.యు.సి మీద



ఆధారపడాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ భవనం ఎన్టీఆర్ భవన్ లో మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో కలిసి పాల్గొన్నారు. వీరికి టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామ రాజుతో పాటు కార్మికులు ఘనస్వాగతం పలికారు. మేడే వేడుకలను కేశినేని శివనాత్ టి.ఎన్.టి.యు.సి జెండా ఎగరవేసి ప్రారంభించారు. అలాగే కార్మికులకి అండదండగా నిలిచే చంద్రబాబు నాయుడుకి కేశినేని శివనాథ్ పాలాభిషేకం చేశారు. సమావేశం అనంతరం టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ను, ఎమ్మెల్సీ అశోక్ బాబును కేశినేని శివనాథ్ సన్మానించారు. మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరం రోజువారి కార్మికులు ఎక్కువ గా నివసించే ప్రాంతం అని, వీళ్లకి ఉపాధి లేకపోతే జీవనం కష్టంగా వుంటుందన్నారు. జగన్ అధికారంలోకి రాగానే మొదటిగా భవననిర్మాణ రంగ కార్మికులకి ఉపాధి లేకుండా చేశాడు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి వారి పొట్టకొట్టాడు. అందుకే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి కార్మికుడు, సామాన్యుడు జీవన ప్రమాణాలు పెంచే విధంగా తన లోకల్ మ్యానిఫెస్టో వుండబోతుందని తెలియజేశారు. వాణిజ్య కేంద్రమైన విజయవాడలో వాణిజ్య రంగం, భవననిర్మాణ రంగం, ఆటో మొబైల్ రంగంకి చెందిన వ్యాపారాలు బాగా జరుగుతాయి. 2019 తర్వాత జగన్ వచ్చి అమరావతి నిర్మాణం నిలిపివేయటంతో ఈ రంగాలన్నీ కుదేలై పోవటం జరిగిందన్నారు. అప్పట్లో కార్మికులు కానీ, ఆటో డ్రైవర్లు కానీ, ముఠా కార్మికుల రోజువారి వేతనం పన్నెండు వందల నుంచి పదమూడు వందల రూపాయల వరకు వచ్చే అవకాశం వుండేది..ఇప్పుడు మూడు నాలుగు వందల రూపాయలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ పరిస్థితి మారాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి. బాబు అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెస్తారు. అప్పుడు భవననిర్మాణ కార్మికులకి పనులు దొరకు తాయన్నారు. అనంతరం టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ తెలుగు దేశం, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో కార్మికులపై వరాల జల్లు కురిపించిందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం చంద్రబాబు అమలు చేయబోయే పథకాలు వివరించారు. లారీ డ్రైవర్లను ఓనర్లుగా మార్చేందుకు డ్రైవర్స్ సాధికార సంస్థ ఏర్పాటు జరుగుతుందన్నారు. బ్యాడ్జ్ నెంబర్, హెవీ లైసెన్స్ గల డ్రైవర్స్ కి ఏడాది పదిహేను వేల రూపాయలు అందించటం జరుగుతుందని తెలియజేశారు. కార్మికుల కుటుంబాలకు అండగా వుండేందుకు కుటుంబ సభ్యులకి 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా భవననిర్మాణ సంక్షేమ బోర్డ్ ను పునరుద్ధరణ



చేస్తారన్నారు. ముఠా కార్మికుల కోసం మొదటిసారిగా సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ కార్మిక వర్గం అంతా కలిసి కట్టుగా వుండాలి. ఏ ప్రభుత్వం మేలు చేస్తుందో ఆలోచించాలి. చంద్రబాబు నాయుడు కార్మికుల కోసం అనేక పథకాలు, సంక్షేమాలు తీసుకు రావటం జరిగిందన్నారు. చంద్రన్న భీమా 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచటం జరిగిందన్నారు. అదే విధంగా టి.ఎన్.టి.యు.సి కూడా స్వతంత్ర్యంగా వ్యవహరించి పార్టీకి బలం అవ్వాలి తప్పితే పార్టీని ఉపయోగించుకునే విధంగా వుండకూడదన్నారు. రాబోయే రోజుల్లో టి.ఎన్.టి.యు.సి పార్టీకి బలం అయ్యే విధంగా తయారుకావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, ఎమ్మెల్సీ అశోక్ బాబు, టి.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకర ఆదిబాబు, రాష్ట్ర సెక్రటరీ నూతక్కి మోహన్, టి.ఎన్.టి.యు.సి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ సాయికుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పరుచూరి ప్రసాద్, కమిటీ సభ్యులు పాల మాధవ, ఎల్.మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టి.ఎన్.టి.యు.సి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమర్ వలీ తో పాటు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగ్ నగర్‌లో ఘనంగా మేడే వేడుకలు

విజయవాడ సెంట్రల్, మేజర్‌న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని సింగినగర్ గుజ్జల సరళ దేవి కళ్యాణ మండపం నందు సెంట్రల్ నియోజకవర్గ టిఎన్‌టియుసి అద్యక్షులు గరిమెళ్ళ చిన్న ఆధ్వర్యంలో “మేడే” వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా: టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వర రావు , ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి పాల్గొన్నారు ముందుగా బోండా ఉమామహేశ్వరరావు కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూబీ- కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి.. పోరాడి సాధించిన రోజే ఈ మే డే అని...




తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతమిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో తెలుగుదేశం ఎల్లప్పుడూ ముందుంటుంది అని, ఇందులో భాగంగా నిన్న విడుదల చేసిన 2024 ఎన్నికల కూటమి మేనిఫెస్టోలో కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట తెలుగుదేశం నారా చంద్రబాబునాయుడు గారు వేసారు అని..

రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తాం. డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకు పొందే రుణాలపై 5% పైబడిన వడ్డీ సబ్సిడీని ఇస్తాం అని బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి ఆ చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేము చేయం. అందుకే జీవో 21 రద్దు చేసి ఫైన్‌ల భారం తగ్గిస్తాం. అలాగే వాహనాలపై వైసీపీ ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను తగ్గించడానికి కృషిచేస్తాం అని...

ఇకపోతే గత టీడీపీ ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి అసంఘటిత కార్మికులందరికీ వర్తింప చేస్తాం. సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా సౌకర్యం కలిగిస్తాం. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తాం. ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఏర్పాటు చేస్తాం అని తప్పకుండా రానున్న ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోండా ఉమా గారు తెలియజేశారు. అలాగే సెంట్రల్ నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కార్మికులకు తెలుగుదేశం పార్టీకి చేసిన మంచిని వివరించి పార్లమెంటు సభ్యులుగా కేసిన శివనాది చిన్ని గారిని అసెంబ్లీ అభ్యర్థిగా తనను అఖండమైన మెజారిటీతో గెలిపించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా 23వ డివిజన్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి బాల మాట్లాడుతూ కార్మికులకు అనేక పథకాలు కల్పించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఈరోజు కార్మికులకు ఏ ఆపదొచ్చిన ప్రభుత్వంలో ఉన్న లేకపోయినా బోండా ఉమామహేశ్వరరావు నేనున్నాను అని సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయని తెలియజేశారు. అత్యధిక మెజార్టీతో బోండా ఉమా ని అసెంబ్లీ అభ్యర్థిగా కేసు లేని చిన్ని గాని పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకోవాలి అని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో:- సెంట్రల్ నియోజకవర్గం టిఎన్‌టియుసి నాయకులు కార్యకర్తలు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## మొండితోక జగన్మోహనరావు ను గెలిపించండి

### టిఆర్ఎస్ అధ్యక్షులు జై భీమ్ శ్రీనివాస్

నందిగామ, మే 1, మేజర్ న్యూస్: వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతిదళిత వాడను -ప్రత్యేక పంచాయతీలు చేయడం అనేది చాలా మంచి అంశము. దాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు జై భీమ్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. అందరివాడు, మంచి వ్యక్తి, డాక్టర్ గారు అయినా మొండితోక జగన్మోహన్ మోహన్ రావు కి మీ అమూల్యమైన ఓటు వేసి అఖండమైన విజయాన్ని చేకూరుస్తే, మరొకసారి నందిగామఎమ్మెల్యేగా గెలిస్తే , నందిగామ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు మేలు , మంచి జరుగుతుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ తెలిపారు.గెలుపు కోసం తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ, సహాయ సహకారాలు 24/7 అందిస్తుందని ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ కార్యకర్తలు , నాయకులు మరియు మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ నందిగామ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మొండితోక జగన్మోహన్ రావు కి ఓటు వేసి, అఖండమైన విజయాన్ని చేకూర్చవలసిందిగా జై భీమ్ శ్రీనివాసు కోరారు.



## ప్రపంచ ఆధునీకరణకు కార్మికులే కారణం

**-కార్మికవర్గానికి అండగా వుంటా**

**-ఎస్.సి.ఆర్.ఎమ్.యు కార్యాలయంలో మేడే వేడుకలు**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్**

విజయవాడ, మేజర్ న్యూస్ : ప్రపంచం ఆధునీకరణ వైపు పరుగులు పెడుతుందంటే దాని వెనక కార్మికుల కష్టం వుంది. కార్మికులు శ్రమించే శ్రమ, చిందించే చెమట లేకపోతే ప్రపంచంలో ఇంత అభివృద్ధి జరిగేది కాదు. మీరు లేకపోతే అభివృద్ధి లేదని, కార్మికులే పురోగభివృద్ధికి పునాదులు



అని,కార్మికవర్గానికి ఎప్పుడు అండగా వుంటానని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం డిఆర్ఎం కార్యాలయం దగ్గర గల సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో మే డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్ రైల్వే యూనియన్ సభ్యులకి, రైల్వే కార్మికులకి అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులకి అండగా వుంటే నాయకుడ్ని గెలిపించాలన్నారు. దేశానికి ప్రధానమంత్రిగా మోదీ, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేనే అభివృద్ధి జరుగుతుందని, కార్మికుల సంక్షేమం అందుతుందన్నారు. కార్మికుల కష్టాన్ని అందరూ గుర్తించాలన్నారు..కార్మికులకి తెలుగుదేశంపార్టీ ఎప్పుడు అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సెక్రటరీ ఎమ్.లీల, డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.రామగుప్తా, పెన్షన్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ జి.ఎన్. శ్రీనివాసరావు, ఎ.డి.ఎస్. పాములు,డివిజన్ యూత్ కో-ఆర్డినేటర్ అప్పల నాయుడు, ఉమెన్ కో-ఆర్డినేటర్ హారిక,తెలుగుదేశం రాష్ట్ర నాయకులు ఇత్తడి చార్లెస్, నరసింహాచౌదరి, డాక్టర్ సంకె విశ్వనాథం, కాకుమాల్లిఖార్జున యాదవ్ లతో పాటు విజయవాడ స్టేషన్ బ్రాంచ్ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో చేతులెత్తేసిన వైకాపా అభ్యర్థులు

### 14వ డివిజన్ ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోకు, జగన్ మ్యానిఫెస్టోకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, మ్యానిఫెస్టోల ప్రకటనలతో ప్రజలు పూర్తి స్థాయిగా కూటమి వైపు మొగ్గుచూపుతున్నారని దాంతో వైకాపా తరుపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు చేతులెత్తేశారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు.బుధవారం 14వ డివిజన్ ఎన్టీఆర్ సర్కిల్ గంగానమ్మ గుడి ఏరియాలో తనను



ఎమ్మెల్యేగా,కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, జనసేన నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అనేక మంచి సంక్షేమ పథకాలు ప్రకటించారని వాటిని ప్రజలు స్వాగతి స్తున్నారన్నారు. చంద్రబాబు సంపద సృష్టించి సంక్షేమం చేస్తే, జగన్ అప్పులు చేసి, ప్రజలపై భారాలు మోపి సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. చంద్రబాబు తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యే నాటికి రూ.7 వేల కోట్లు రాష్ట్ర బడ్జెట్ ఉంటే ఆయన ముఖ్యమంత్రిగా దిగిపోయే నాటికి లక్షా 10 వేల కోట్లు బడ్జెట్ ఉందని అంటే ఎంత సంపద సృష్టించి రాష్ట్రాని అభివృద్ధి చేశారో అర్థమవు తుందన్నారు. ప్రవేట్, పబ్లిక్, పార్ట్నర్ షిప్ (పి.పి)తో కంపెనీల ద్వారా 25 లక్షలు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించారన్నారు. లక్ష ఉద్యోగాల కల్పన జరిగే 5 శాతం జీడీపి పెరుగుతుందని, జీడిపి పెరిగితే రాష్ట్ర సంపద పెరుగుతుందన్నారు. లోటు బడ్జెట్లో రాష్ట్రానికి వచ్చి చేసిన అభివృద్ధి, అమరావతి నిర్మాణాలే చంద్రబాబు విజనరీకి తార్కాణాలు అన్నారు. అభివృద్ధికి ఆనవాళ్ళు తెలుగుదేశం పార్టీ అని టవర్ లైన్ రోడ్, జూనియర్ కాలేజీ, క్రీస్తురాజపురం, పంటకాలవు రోడ్, కృష్ణలంక ఫీడర్ రోడ్, సబ్ స్టేషన్లు చూస్తే అర్థమవుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అటకెక్కించారని, ముఖ్యమంత్రి సహాయ నిధి లేకుండా చేశారని, సబ్సిడీ లోన్లు ఎత్తివేసి ఉపాధి మార్గాలు ఎత్తివేస్తే తాను సొంత నిధులతో కాలేజీ ఫీజులు, వైద్య ఖర్చులు, ఉపాధి కోసం బళ్ళు, కుట్టు మిషన్లు అందజేశానని తనను ప్రజలు ఆశీర్వదిస్తున్నారని మంచి మెజార్టీతో గెలవబోతున్నానన్నారు. కొండ ప్రాంత వాసులకు ఓవర్ హెడ్ ట్యాంకులు కట్టామని, వారికి అవసరమైతే కూటమి ప్రభుత్వం వచ్చాక మరికొన్ని కడతామని, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని, కృష్ణలంక వాసులకు పట్టాలు ఇప్పిస్తామని గద్దె రామమోహన్ తెలిపారు.

జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారంలో ప్రజల్లో అనూహ్యమైన స్పందన కనబడుతుందన్నారు. కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైకాపా వారికి చెమటలు పడుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు, బి.సిలకు, మైనార్టీలతో పాటు అన్ని కులాలకు మంచి చేసేలా మ్యానిఫెస్టోలో పథకాలు పొందుపరిచారని, దాంతో ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? ఓట్లు వేసి కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకుని పథకాలు పొందుదామని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో గద్దె రామమోహన్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా, ఎం.పిగా కేశినేని చిన్ని గెలుస్తారని అమ్మిశెట్టి వాసు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు నర్రా కిషోర్, ముమ్మనేని ప్రసాద్, వడ్లపల్లి నాగరాజు, గరికపాటి శ్రీనివాస్, వీరంకి డాంగేకుమారి, రాధారపు యల్లబాబు, కర్నా కోటేశ్వరరావు, చెరుకూరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి బ్యాటరీ రిక్షా అందజేత

నందిగామ, మే 1, మేజర్ న్యూస్: మండలంలోని మనగచర్ల గ్రామంలో రిటైర్డ్ టీచర్ పెమ్మసాని వెంకటేశ్వరరావు ఒక దివ్యాంగునికి 25000 విలువచేసే



ఆటోమేటిక్ బ్యాటరీ ట్రైసైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంగులూరి నరసింహారావు, పెమ్మసాని అశోకు, రామకృష్ణ, రాంబాబు, చేకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 175 సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ విజయం సాధిస్తుంది

### ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

నందిగామ, మే 1, మేజర్ న్యూస్:ఎన్టీఆర్ జిల్లాలో7 అసెంబ్లీ స్థానాలు ,1 ఎంపీ స్థానం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది,రాష్ట్రంలో 175 సీట్లను వైసీపీ కైవసం చేసుకుంటుంది అని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ 2014 ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టో -2019 వరకు చేసిన 5 ఏళ్ళ చంద్రబాబు పాలనకు ప్రజలు 20 మార్కులు వేశారు. కనీసం 35 మార్కులు కూడా తెచ్చుకోకుండా ఫెయిల్ అయిపోయాడు. జగనన్న ఇచ్చిన మేనిఫెస్టోతో



2024 వరకు చేసిన ఐదేళ్ల పాలనకు ప్రజలు 99 మార్కులు వేశారు.ప్రజలు ఇద్దరి పాలనను చూశారు. ఎవరు ప్రజలకు మేలు చేశారో ఎవరు వాగ్దానాలను పూర్తి చేశారో చంద్రబాబుపై నమ్మకం లేక టీడీపీ -జనసేన మేనిఫెస్టో తో సంబంధం లేదని బీజేపీ తేల్చి చెప్పింది.అమలు సాధ్యంకానీ హామీలను చంద్రబాబు చెబుతున్నాడు.జగనన్న చేయగలిగిన హామీలను మాత్రమే చెప్పాడు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక వనరుల వినియోగం పూర్తిస్థాయిలో దృష్టిలో పెట్టుకొని చేయగలిగిన పనులను మాత్రమే ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నాడు.రాష్ట్ర ప్రజలంతా జగన్ వైపే ఉన్నారు.జగన్ అంటే నమ్మకం జగన్ అంటే విశ్వసనీయత మరోసారి భారీ మెజారిటీతో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అన్నారు.అనంతరం ఎన్నికల ప్రక్రియలో భాగంగా నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ,ముఖ్య నాయకులతో ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# జనరంజక పాలన కావాలంటే జగనన్న రావాలి

పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు కంచికచర్ల మే 1 మేజర్ న్యూస్: ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ జనరంజక పాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పట్టణ వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు అన్నారు. బుధవారం సాయంత్రం కంచికచర్ల 1వ వార్డు లో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం లో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. నందిగామ నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని నానిని ఫ్యాన్ గుర్త పై ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలందరికి ఆమోదయోగ్యమైనదన్నారు. జగన్ మాటిచ్చాడంటే ఎన్ని ఇబ్బందులెదురైనా ఆ మాటను నెరవేర్చగలిగే సమర్థత కలిగిన నాయకుడన్నారు. గడిచిన ఐదేళ్లలో అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో కూడా ప్రజలందరికి అండగా ఉండి సంక్షేమ పథకాలు అందించాడని తెలిపారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా చేసిన ప్రసంగం సీఎం జగన్ నిజాయతీకి అద్దం పట్టిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సూపర్ సిక్స్ పేరిట అమలు చేయలేని వాగ్దానాలతో అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని విమర్శించారు. జగనన్న ఆవిష్కరించిన ఎన్నికల మేనిఫెస్టో 2024ను ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్క వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు ప్రజలకు వివరించాడం జరుగుతుందని తెలిపారు. కావున మే నెల 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వార్డు



సభ్యురాలు గద్దల కళ్యాణి, ఎంపిటిసి సభ్యులు మాడుగుల మధు, వేమా శివకొటి, గ్రంధి ఆదిత్య,గద్దల మహేష్,సూదుల నారాయణ మండల శివ, చంటి బొక్కిసం భూషణం మంగినేని,బుడ్డియ్య, వెంకట్రామయ్య నాయుడయ్య, బొక్కసం కోటేశ్వరరావు, శ్రీనివాసరావు నల్లగంగుల వీరబాబు పొన్నపూల శ్రీనివాసరావు,దాసరి రాము, దేవిరెడ్డి విఘ్నేశ్వరరావు దేవిరెడ్డి శ్రీనివాసరావు 324, దేవిరెడ్డి లక్ష్మీ నారాయణ, యర్రంశెట్టి బాలయ్య దాదె బుచ్చిబాబు ఆకుల రామారావు, శేషం వాసు, తంగిరాల సుజినీ, షేక్ రజీమ్, ఉప్పు స్వామి, దూండీ, బర్రె శంకరావు,నారిశెట్టి శ్రీను మురిమురి పాండురంగారావు, అమర్లపూడి వెంకటేశ్వరరావు వెంకట్రావు,బారు శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలన అంతమే కూటమి లక్ష్యం-కాగిత శిరీష

కృత్తివెన్ను మే1 మేజర్ న్యూస్. రాష్ట్రంలో ఐదు ఏళ్లుగా సాగుతున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం వచ్చిందని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష అన్నారు. బుదవారం మండల పరిధిలోని చిన్నపాండ్రాక పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైకాపా ని ఇంటికి సాగనంపై టైం వచ్చిందని ప్రతి ఒక్కరు ఆ దిశగా అడుగులు వేయాలని ఆమె కోరారు.కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి వెళు తూ ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ మహిళలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా విజయం సాధించాలన్నారు. మహిళలకు పెద్దపీట వేసే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందని ఆమె పేర్కొన్నారు. పెడన



ఎమ్మెల్యే అభ్యర్థిగా కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారి గుర్తు సైకిల్, అలాగే మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పోటీ చేస్తున్నారని ఆయన గుర్తు గాజు గ్లాస్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటును వేసి ఉమ్మడి అభ్యర్థుల విజయానికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన మండల అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి నియోజవర్గ కన్వీనర్ పడవల కొండలరావు, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు విశ్వనాధపల్లి మల్లికార్జునరావు, నాయకులు కూనసాని చిన్న, నాగిడి చెన్నకేశవరావు, మాజీ జెడ్పిటిసి కరుణ జ్యోతి, చేకూరి వెంకట్రావు, నడకూదిటి ఆంజనేయులు, పడమటి నాగేశ్వరరావు, పడవల రామకృష్ణ, వాలిశెట్టి రామ్మూర్తి, యాదమ రెడ్డి కొండ, బొర్రా ఏడుకొండలు,దాసరి ఏడుకొండలు, పడమటి మోహనరావు, పిన్నింటి రాంబాబు, బొడ్డు బాలకృష్ణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అండ తెలుగుదేశం జెండా

**-వచ్చే ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడిస్తాం**

**-అయ్యంకి గ్రామంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో వర్ల కుమార్ రాజా**

పామర్రు మే 1 మేజర్ న్యూస్:వచ్చే ఎన్నికల్లో పామర్రు నియోజకవర్గంలో



తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి చూపుతామని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అయ్యంకి గ్రామంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. గ్రామ గ్రామానా పసుపు జెండా రెపరెపలాడుతోందని, జూన్ 4న ఆంద్రప్రదేశ్ లో కూటమి జెండాను రెపరెపలాడించడం తధ్యమని పేర్కొన్నారు. కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాకారమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్,నియోజకవర్గం పరిశీలకులు గుండు శ్రీనివాసరావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, బిజెపి నాయకులు పోలన అశోక్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు చలమశెట్టి శ్రీనివాసరావు,తాత నారాయణ, మండల కార్యదర్శి వీరంకి దాస్,రాజులపాటి పెద్దమస్థాన్, కుంభ శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్,బిజెపి మండల అధ్యక్షులు కిరణ్,శీలం బాబురావు,గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి వెంకటేశ్వరరావు, సుబ్బారావు,అయ్యంకి జయరాజు, దేవినేని రమేష్, తుమ్మల రాజా,చౌటపల్లి వాసు,మురారి నాగరాజు,తాత ప్రభాకర్,జనసేన నాయకులు, బిజెపి నాయకులు,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని అయ్యంకి, పెదసనగల్లు భట్ల పెనుమర్రు, బొర్లపూడి కూచిపూడి గ్రామాల మీదగా పెదపూడి పెదపూడివరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో తెలుగుదేశంతోపాటు జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



# మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు

చల్లపల్లి,మేజర్ న్యూస్: మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ శ్రమజీవులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజక వర్గం లోని అన్ని గ్రామ శాఖల నందు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖల కార్యదర్శులతో



కలిసి అడ్డాడ ప్రసాద్ బాబు పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ "1886లో 8గం.ల పని దినం కోసం కార్మికులు రక్తతర్పణ చేసి 138 సం. లు గడిచాయని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని,అలానే రైతుల మనుగడను నాశనం చేస్తూ పంటపొలాలను,వనరులను,మార్కెట్లను విదేశీ,స్వదేశీ బడాకార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకు, రద్దు చేసిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కేంద్రప్రభుత్వం దొడ్డిదారిన అమలు చేస్తోందని విమర్శించారు. ఈస్థితిలో రైతులు, కౌలు రైతులు,వ్యవసాయ కూలీలు,కార్మికులు, చేతి వృత్తులవారు,చిరు వ్యాపారులు, కష్టజీవులు బ్రతకడమే కష్టంగా, ఆత్మహత్యలు చేసుకొనే స్థితిని కల్పించడం సంక్షోభానికి ప్రతీకగా ఉందన్నారు. ఈ స్థితిలో శ్రమజీవులు పాలకుల విధానాలకు వ్యతిరేకంగా, ఈదోపిడి వ్యవస్థ రద్దు కోసం ఉద్యమించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను అమ్మకానికి పెట్టి అదాని, అంబానీ వంటి స్వదేశీ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కార్మికులు, కర్ష కులు సంఘటీతమ పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు. సంఘటీత పోరాటంతో ఏదైనా సాధించవచ్చని గతంలో రైతులు చేసిన పోరాటమే ఆదర్శమన్నారు. రైతు వ్యతిరేక చట్టలపై పోరాటం చేసిని రైతులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్న కుమారి, హనుమానుల రాణి కుమారి,పార్టీ సీనియర్ నాయకులు మల్లు పెద్ది బోసు, నక్కా శ్రీనివాసరావు, కొల్లూరి శ్రీధర్, మల్లు పెద్ది రాజా, ఆర్ ఎం పి శేషు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన సదస్సు

నందిగామ, మే 1, మేజర్ న్యూస్:రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ పీహెచ్డీ రామకృష్ణ , ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు రూరల్ డి.సి.పి. కె.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్., పర్యవేక్షణలో నంది గామ సబ్ డివిజన్ ఏ.సి.పి. డా.బి.రవికిరణ్ అధ్యర్యంలో ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్ నందిగామ మండలం సమస్యత్మక గ్రామలు అయిన సోమవారం, దాములూరు గ్రామాలలో ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు గాను ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ



సందర్భంగా సీఐ హనీష్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యా ంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయముగా భయ పక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ జె.ఆర్.కె.హనీష్ గార్లతోపాటు, ఎస్.ఐ.దుర్గమహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీ చల్లని దీవెనలు జగనన్నకు అందించండి

## డా.వల్లభనేని వంశీమోహన్

గన్నవరం,మే1,మేజర్న్యూస్:గన్నవరం నియోజకవర్గం, గన్నవరం మండలంలో మె ట్లపాలెం ..వీరపనేనిగూడెం తెంపల్లిలో బుధవారం ఉదయం



నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీని ప్రారంభించిన నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్. వీరపనేనివారిగూడెం లో వీధి, వీధిన ఎన్నికల ప్రచారం వైసీపీ అభ్యర్థి డా.వల్లభనేని వంశీ మోహన్, సాయంత్రం పూట తె%శీ%పల్లి గ్రామం నుండి ప్రచారం.. గ్రామాల్లో ప్రచార ర్యాలీ నిర్వహించిన వైసీపీ అభ్యర్థి డా.వల్లభనేని వంశీమోహన్. ప్రతి గ్రామంలో అడుగడుగునా హరతులు, పూలమాలలు, శాలువాలతో సత్కారం చేస్తూ మండలం ప్రజలు బ్రహ్మరథం పట్టారు.మీ చల్లని ఆశీస్సులు జగనన్నకు అందించాలని కోరుతూ ముందుకు సాగిన ప్రచార ర్యాలీ. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో జగనన్న ప్రభుత్వం 31 లక్షల అక్కచెల్లెళ్లకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసింది.అని టెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హెూదాల్లో పార్టీ కోసం కృషి చేస్తున్న గన్నవరం నియోజకవర్గ వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి తోనే అభివృద్ధి సాధ్యం

## వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు

తిరువూరు, మే 1, మేజర్ న్యూస్:గ్రామాలలో అభివృద్ధి పనులు జరగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు విసన్నపేట మండలం తాతకుంట్ల వివిధ గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఆయన ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తూ శాసనసభ్యునిగా తనకు, తిరువూరు అభ్యర్థిగా సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో

# కూటమి అభ్యర్థి కొటికలపూడి శ్రీనివాసరావు

తిరువూరు, మే 1, మేజర్ న్యూస్: పట్టణంలో 20వ వార్డు రాజుపేటలో ఎన్నికల ప్రచారాన్ని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మే డే సందర్భంగా జనసేన పార్టీ ఏర్పాటు చేసిన అల్పాహార



శిబిరాన్ని ప్రారంభించారు.చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు.కొలికపూడికి మద్దతుగా అమరావతి జేఏసీ సత్తనపల్లి వారు వార్డులో ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా కోటికలపూడి మాట్లాడుతూ ఒకే రాష్ట్రం ఒకే రాజధాని ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుంది మన పిల్లల భవిష్యత్తు కూడా బాగుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలోన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు సన్మానం

చల్లపల్లి, మేజర్ న్యూస్ మే 1 : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన సత్తాచాటిన ఇద్దరు విద్యార్థినిలను చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. 597 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన ఎన్టీఆర్ మెడల్ స్కూల్ విద్యార్థిని కె.భవజ్ఞ సాయి, 592 మార్కులు



సాధించిన విజయా అకాడమీ విద్యార్థిని వి.సుసన్న వెస్లీలను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపిక, రూ.2500 చొప్పున నగదు బహుమతిలను అందించారు. చల్లపల్లి సీఐ సిహెచ్. నాగప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులను సత్కరించి అభినందనలు తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జివి.తాతారావు, అడపా గురవయ్య, ఉప్పల సాంబశివరావు, ఎబి.శంకరరావు, కోడూరు వెంకటేశ్వరరావు, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, సీతారామయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు. ఐరన్షాపు వాసు ఇద్దరు విద్యార్థినిలకు నగదు బహుమతి అందించారు.

# మే డే వేడుకల్లో నల్లగట్ల స్వామి దాస్

తిరువూరు, మే 1, మేజర్ న్యూస్:మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన జెండాను తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ ఆవిష్కరించారు.తమ హక్కుల కోసం రక్తం చిందించి,పోరాడి హక్కులు సాధించిన రోజు నేడు.ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్న కార్మిక, కర్షక శ్రమజీవులందరికీ మేడే శు భాకాంక్షలు స్వామి దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణం టిడిపి, జనసేన సంయుక్త మ్యానిఫెస్టో

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ళకే రూ. 4 వేల పింఛన్ మంజూరు చేస్తాం**

**-ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం**

**-పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తాం**

**-ఎన్నికల ప్రచారంలో స్పష్టం చేసిన గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**

గన్నవరం, మే 1, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. బుధవారం ఉదయం విజయవాడ రూరల్ మండలం గూడవల్లి, గన్నవరం మండలంలోని జక్కుల నెక్కలం సాయంత్రం ఆయన ముస్తాబాద గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ముస్తాబాద గ్రామంలో పర్యటిస్తున్న యార్లగడ్డ వెంకట్రావుకు అడుగడుగున గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గజమాలలతో, పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ముస్తాబాద గ్రామంలోని మర్రిచెట్టు కూడలి వద్ద డా?బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముస్తాబాద గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ పార్టీ గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ, వేము విజయ్ కుమార్, 30 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణంగా టిడిపి, జనసేన సంయుక్త మ్యానిఫెస్టో నిలిచిందని, రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్థానంలో నిలిపే దిశగా ఉందని



తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ళకే రూ. 4 వేల పింఛన్ మంజూరు చేస్తామని, ఒక్క రూపాయి కట్టకుండా ఒక్కో పేద కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన వైసీపీ జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగ యువతను మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ఉపయోగపడే సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి నిరుద్యోగ యువత భవితను ప్రశ్నార్థకంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పించి యవత సర్వతోముఖాభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టోని అమలు చేసే శక్తి, సామర్థ్యాలు కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపీ పార్టీల పూర్తి సహాయ, సహకారాలు ఆయనకు అందిస్తారని తెలిపారు. పేద ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో ఉన్నానని, ప్రజలందరూ మొదటి ఓటును గాజు గ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరరావు, పాలడుగు మల్లికార్జున రావు, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, మేడేపల్లి కాంతారావు, కంచర్ల ఈశ్వరరావు, జూపల్లి సురేష్, కోనేరు రమామణి, చట్టు నాగమణి, కొసరాజు సాయిరాం, అబుల్యాజ్, పలగాని కల్యాణ్, కంచర్ల సాంబశివరావు, గుంటూరు నాగేశ్వరరావు, గరిమెళ్ళ కృష్ణార్జునరావు, గుంటూరు ప్రసాద్, మేడేపల్లి సురేష్, బండారు కాంతారావు, పొడేటి శాంత, బి. సుకన్య, పొనుగుమాటి శేఖర్, చాగంటిపాటి యుగంధర్, బోడా ధర్మారావు, తాటి చంద్రశేఖర్, కూరేటి వాసు, కలపర్తి అనిల్, రంజిత్, కోనేరు వీరభద్రరావు, కంచర్ల మురళీ, కొరిమి సురేష్ జనసేన పార్టీ నాయకులు పల్లి కార్తీక్, దుంపల సంధ్య, పల్లి తిరుపతిరావు, మేచినేని కిషోర్ మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సాధించే దిశగా టిడిపి, జనసేన ఉమ్మడి మ్యానిఫేస్టో

**-బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం**

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ళకే రూ. 4 వేల పింఛన్ మంజూరు చేస్తాం**

**-ఎన్నికల ప్రచారంలో గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి**

హనుమాన్ జంక్షన్, మే 1, మేజర్ న్యూస్ : యార్లగడ్డ జ్ఞానేశ్వరి సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, బుధవారం సాయంత్రం ఆయన సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి ఓగిరాల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఓగిరాల గ్రామానికి వచ్చిన యార్లగడ్డ జ్ఞానేశరీకి పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ టిడిపి, జనసేన సంయుక్త మ్యానిఫెస్టో మహిళా సాధికారత సాధించే దిశగా రపకల్పన చేశారని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ళకే రూ. 4 వేల పింఛన్ మంజూరు చేస్తామని, అధికారంలోకి రాగానే ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పించి యవత సర్వతోముఖాభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం, సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు (2024 ఏప్రిల్ నుంచే వర్తింపు), ఏడాదికి



మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంపు, బీసీలకు 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛను, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500, యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి, తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం, వాలంటీర్ల గౌరవవేతనం రూ.10 వేలకు పెంపు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, నిర్మాణం, ఇసుక ఉచితం, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా తదితర మ్యానిఫెస్టో అంశాలను నెరవేర్చగలగిన సమర్థుడు నారా చంద్రబాబునాయుడని కొనియాడారు. ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో యార్లగడ్డ ఉన్నారని, ప్రజలందరూ మొదటి ఓటును గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి యార్లగడ్డ వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు, సజ్జా చలమారావు, మేడికొండ సోంబాబు, చిరుమామిళ్ళ సూర్యం, మూల్పూరి సాయి కళ్యాణి, మొవ్వ వెంకటేశ్వరరావు, వడ్డిల్లి లక్ష్మీ, తుమ్మల ఉదయ్, చలసాని శ్రీనివాసరావు, అలవాల వెంకట్రావు, సాదరబోయిన సురేష్, కగ్గా ధని, నక్కా కోటేశ్వరరావు, బండి రేణుక, బండి అరవింద్ మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





